RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -70 పేజీలు - 04 వెల - 04/- గురువారం 19 డిసెంబర్ 2024

# మాల్యా ఆస్తులు అమ్మి బ్యాంకులకు జమ

**లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన**

**నీరవ్ మోదీ నుంచి వెయ్యి కోట్లు వసూలు చేశామన్న కేంద్ర మంత్రి**

**మిగతా ఎగవేతదారుల నుంచి మరో 7 వేల కోట్లు రాబట్టామని వెల్లడి**



న్యూఢిల్లీ,డిసెంబర్ 18 ఆంధ్ర ప్రగతి:
బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరస్థుల నుంచి ఈ ఏడాది రూ.22 వేల కోట్లు రాబట్టామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో వెల్లడించారు. పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యాకు దేశంలో ఉన్న ఆస్తులను వేలం వేసి రూ.14 వేల కోట్లు బ్యాంకుల్లో జమ చేసినట్లు వివరించారు. అదేవిధంగా గుజరాత్ కు చెందిన వజ్రాల వ్యాపారి, బ్యాంకు రుణాల ఎగవేతదారు నీరవ్ మోదీ ఆస్తులు అమ్మి వెయ్యి కోట్లు వసూలు చేశామన్నారు.మిగతా ఎగవేతదారుల నుంచి ఏడు వేల కోట్లు వసూలు చేసి మొత్తంగా రూ.22,280 కోట్లు వివిధ బ్యాంకులకు జమ చేశామని చెప్పారు. ఇందుకోసం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), బ్యాంకులు సంయుక్తంగా ముంబైలోని స్పెషల్ కోర్టును ఆశ్రయించాయని తెలిపారు. ఎగవేతదారులకు సంబంధించి ఈడీ అటాచ్ చేసిన ఆస్తులను స్పెషల్ కోర్టు ఆదేశాలతో బ్యాంకులు, ఈడీ అధికారులు విక్రయించారని వివరించారు.మరో వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీకి చెందిన రూ.2,566 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిందని, ఈ ఆస్తులను కూడా వేలం వేసేందుకు స్పెషల్ కోర్టు అనుమతిచ్చిందనిమిగతాది 2లో...

# జల్ జీవన్ మిషన్ లో 4 వేల కోట్లు దుర్వినియోగం



**55 లీటర్లు ఒక మనిషికి ఇచ్చేలా కార్యాచరణ**

**: డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్**

**విజయవాడలో జల్ జీవన్ మిషన్ పై వర్క్ షాప్**

**జల్ జీవన్ మిషన్ ను బలోపేతం చేస్తామన్న పవన్ కళ్యాణ్**

**ప్రతి ఒక్కరికీ పరిశుభ్రమైన నీటిని అందించడమే మిషన్ లక్ష్యమని వ్యాఖ్య**

గత వైసీపీ ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జల్ జీవన్ మిషన్ లో గత ప్రభుత్వం రూ. 4 వేల కోట్లు దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విజయవాడలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ అమలుపై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో పవన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 2లో



# పేర్నినాని చుట్టూ బియ్యం అక్రమాలు




అమరావతి,డిసెంబర్ 18 ఆంధ్ర ప్రగతి:
చవక బియ్యం పథకం ఓ మాఫియాలా తయారయ్యింది. రాజకయీ పార్టీల నేతలకు ఇదో ఆదాయ వనరుగా మారింది. అలాగే దీనిద్వారా వేలకోట్లు దుబారా అవుతున్నా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. రూపాయి బియ్యంతో వేలకోట్లు సంపాదిస్తున్నారు. ఎవరికి వారు దీనిపై ప్రకటనలు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారు. ఈ క్రమంలో రేషన్ బియ్యం దారిమళ్లింపు కథా వ్యవహారం ఏపీ రాజకీయాలను కుదిపేస్తోంది. పేర్నినాని కుటుంబం చుట్టూ ఇది తిరుగుతోంది. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పట్టుబట్టడంతో వ్యవహారం మెల్లగా బయటకు వచ్చింది. చివరకు ఇది హైకోర్టులో విచారణకు వచ్చింది. తాము తప్పు చేయలేదు కాబట్టే బియ్యం మాయంపై లేఖరాశామని పేర్నినాని ప్రకటించి ఊరుకున్నా, ఆయన దీని నుంచి తప్పించుకోలేరని అర్థం అవుతోంది. ఆయన భార్య ఇప్పటికీ అజ్ఞాతం వీడలేదు. అడ్డంగా దొరికిపోయాక బుకాయించడం దేనికని అధికారపార్టీ ప్రశ్నిస్తోంది.మిగతాది 2లో...

**బియ్యం మాయంపై దర్యాప్తు ముమ్మరం ఎవ్వరినీ వదలబోమంటున్న మంత్రులు**

# తెలుగోడి సాహిత్య సేవకు పట్టం..

**అభ్యుదయ కవి లక్ష్మీ నారాయణ అత్యున్నత పురస్కారం**

**కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ ను గెలుచుకున్న కవి**



న్యూఢిల్లీ,డిసెంబర్ 18 ఆంధ్ర ప్రగతి:
కేంద్ర ప్రభుతం ఉత్తమ సాహిత్యాన్ని అందించే సృజనాత్మక సాహిత్యవేత్తలకు ప్రతి సంవత్సరం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును అందజేస్తుంది. భారతీయ సాహిత్య పురస్కారాల్లో అత్యున్నతమైన పురస్కారంగా ప్రసిద్ధిగాంచిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ 2024 సంవత్సరానికి గాను పలు భాషలకు చెందిన సాహితీ వేత్తల కథలు, కవితలు, సంపుటాలకు ఈ అత్యుత్తమ పురష్కారం అందుకోనున్నారు. తెలుగు భాషలో ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరుకి చెందిన ప్రముఖ కవి, న్యాయవాది కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ కోసం ఎంపికయ్యారు. లక్ష్మీ నారాయణ వృత్తి రీత్యా న్యాయవాది. మిగతా 2లో...

# మూడేళ్లలో అమరావతి నిర్మానం పూర్తి

**45వేల కోట్ల పనులకు కేబినేట్‌లో ఆమోదం**

**- త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తాం**

**జులైలో రాజమహేంద్రవరం నగరపాలక ఎన్నికలు - రాజమహేంద్రవరం పర్యటనలో మంత్రి నారాయణ**



2లో

# 31 మంది సభ్యులతో జేపీసీ

**జమిలి ఎన్నికలపై జేపీసీ..**

**కమిటీలో ప్రియాంకగాంధీకి చోటు**

**21 మంది లోక్ సభ సభ్యులు,**

**10 మంది రాజ్యసభ సభ్యులు**

**కమిటీలో సీఎం రమేశ్, బాలశౌరి,**

**హరీశ్ బాలయోగి,**



న్యూఢిల్లీ,డిసెంబర్ 18 ఆంధ్ర ప్రగతి:
జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని ఏర్పాటు చేసింది. వివిధ పార్టీలకు చెందిన 31 మందితో జేపీసీని ఏర్పాటు చేసింది. ఇందులో 21 మంది లోక్ సభ సభ్యులు, 10 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. జేపీసీలో తెలుగు రాష్ట్రాల నుంచి సీఎం రమేశ్, వల్లభనేని బాలశౌరి ఉన్నారు. ఇటీవలే వయనాడ్ లోక్ సభ నుంచి గెలిచిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు.

లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు జమిలి కోసం సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లుల పరిశీలన కోసం కేంద్రం జేపీసీని వేసింది.

జేపీసీలో లోక్ సభ నుంచి ఉన్న 21 మంది సభ్యుల్లో... పీపీ చౌదరి, సీఎం రమేశ్, బన్సూరి స్వరాజ్, పురుషోత్తంభాయ్ రూపాలా, అనురాగ్ సింగ్ ఠాకూర్, విష్ణుదయాల్ రామ్, భర్తృహరి మహ్తాబ్, సంబిత్ పాత్రా, అనిల్ బలూని, విష్ణు దత్త శర్మ, ప్రియాంక గాంధీ వాద్రా, మనీష్ తివారి, సుఖ్‌దేవ్ భగత్, ధర్మేంద్ర యాదవ్, కల్యాణ్ బెనర్జీ, టీఎం సెల్వ గణపతి, జీఎం హరీశ్ బాలయోగి, సుప్రియా సూలే, శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే, చందన్ చౌహాన్, బాలశౌరి వల్లభనేని ఉన్నారు. రాజ్యసభ నుంచి పది మంది సభ్యుల పేర్లను ప్రతిపాదించారు.

# అదానీ వ్యవహారంపై జేపీసీతో విచారణ చేపట్టండి

**మాజీ సీఎం జగన్ ముడుపుల విషయాన్ని కూడా నిగ్గులేల్చండి**

**రాజ్‌భవన్ యాత్రలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్**



2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# జల్ జీవన్ మిషన్ లో 4 వేల కోట్లు దుర్వినియోగం

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




అమరావతి, డిసెంబర్ 18 ఆంధ్ర ప్రగతి:
విజయవాడ:గత వైసీపీ ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జల్ జీవన్ మిషన్లో గత ప్రభుత్వం ?4 వేల కోట్లు దుర్వినియోగం చేసిందని విమర్శించారు. గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో విజయవాడలో బుధవారం జల్ జీవన్ మిషన్ అమలుపై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి పంపు, వాటి ద్వారా నాణ్యమైన మంచినీరు అందించాలనేది లక్ష్యమన్నారు. 2019 ఆగష్టులో ప్రారంభమైనప్పటికీ నీటిని అందించడానికే పరిమితం అయ్యిందని.. 2024 నాటికి మరింత బలోపేతం చేసి రోజూ నీటి సరఫరా చేయాలన్నారు. 55 లీటర్లు ఒక మనిషికి ఇచ్చేలా కార్యాచరణ రూపొందించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మోడీ కలను మరింత సాకారం చేసేలా అడుగులు వేస్తున్నామన్నారు. నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులు గుర్తించి పరిష్కారం చూస్తున్నామని.. అమృతధార ద్వారా లోపాలు, ఇబ్బందులు సరిచేసి మంచినీటిని అందిస్తామన్నారు. నేడు నీరు ఎంత ఎక్కువ తాగితే అంత మంచిది అంటున్నారని.. నీరు దొరకని సమయాల్లో మనకు ఆ విలువ ఏమిటో తెలుస్తుందన్నారు. పొలిటికల్గా ఆకాశం అంత పందిరి వేస్తాం అన్నట్లుగా హామీలు ఇస్తామని.. కానీ ఆచరణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొవాల్సి ఉందన్నారు. భీష్మ ఏకాదశిన 24 గంటలు మంచి నీళ్లు తాగకుండా ఉంటే ఆ ఇబ్బంది తెలుస్తుందన్నారు. "నేను ఈ శాఖ మంత్రిగా రివ్యూ చేస్తే... అనేక లోపాలు తెలిశాయి. ఈ పథకం అమలుకు ఒక్కో రాష్ట్రం ఒక్కో విధంగా లక్ష కోట్ల నుంచి 30 వేల కోట్ల వరకు అడిగారు. కేరళ 46 వేల కోట్లు అడిగితే.. మన ఏపీ మాత్రం 26 కోట్లే అడిగింది. మన రాష్ట్ర వాటా కూడా గత ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల జల జీవన్ మిషన్ అమలు కాలేదు. నేను కేంద్ర పెద్దలతో మాట్లాడితే వారు కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం గురించి చెప్పారు. నాలుగు వేల కోట్లను సద్వినియోగం చేయలేక పోయింది. కేంద్ర ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా పని చేశారు. నీరు ఎలా తెస్తారో



చూడకుండా పైపులు మాత్రం వేశారు. రిజర్వాయర్ల ద్వారా నీటిని తీసుకోవాల్సి ఉండగా.. వాటిపై దృష్టి పెట్టలేదు" అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు నాయకత్వంలో ఈ నీటి సరఫరాపై దృష్టి పెట్టామన్నారు. సీఆర్ పాటిల్ దగ్గర కూడా మన రాష్ట్రానికి రూ.76 కోట్లు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఆ ప్రాజెక్టు వివరాలు మొత్తం నివేదిక సిద్ధం చేసి జలశక్తి మంత్రికి అందజేయనున్నట్లు చెప్పారు. "పని చేయాలనే తపన ఉన్న అధికారులు మన రాష్ట్రంలో ఉన్నారు. నేను ఎక్కడకి వెళ్లినా పైపులు వేశారు.. నీళ్లు రావడం లేదని ఫిర్యాదులు చేశారు. గత ప్రభుత్వం 70.40 లక్షల గృహాలకు ఇచ్చినట్లు చెప్పారు. దీనిపై పల్స్ సర్వే చేస్తే 55.30 లక్షల మందికి మాత్రమే నీటి కుళాయిలు పెట్టినట్లు తేలిందన్నారు. ప్రతి జిల్లాలో నీటి సరఫరాకు ఉన్న ఇబ్బందులు, వనరులు తెలుసుకునేందుకు ఈ వర్కు షాపు ఏర్పాటు చేశాం. మోడీ కలలను సాకారం చేసేలా ప్రతి ఇంటికి మంచి నీరు అందించాలి. ప్రతి వ్యక్తికి 55 లీటర్లు ఇచ్చేలా జల జీవన్ మిషన్ ద్వారా పనులు చేయండి. మానవతా దృక్పధంతో అందరూ కలిసి పనిచేయాలి. పైపు లైన్లు డిజైన్లు కూడా గందరగోళంగా ఉన్నాయి. గొయ్యి తవ్వి పైప్ లైన్ వేయడం తప్పు.. నీటి సరఫరాపై గత పాలకులు దృష్టి పెట్టలేదు. వీటికి శాశ్వతమైన పరిష్కారం చూడాలి... తాగునీటిని అందించాలి" అని అన్నారు.

# మాల్యా ఆస్తులు అమ్మి బ్యాంకులకు జమ

(మొదటి పేజీ తరువాయి)
నిర్మలా సీతారామన్ చెప్పారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి తీసుకున్న సుమారు 13 వేల కోట్లకు పైగా రుణాలను చోక్సీ చెల్లించలేదని తెలిపారు. దీంతో ఈడీ జప్తు చేసిన ఆస్తులను వేలం వేసి పంజాబ్ నేషనల్ బ్యాంకుతో పాటు ఇతర రుణదాతలకు చెల్లించాలని ముంబై స్పెషల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పీఎంఎల్ఏ చట్టం ఆధారంగా రుణాల ఎగవేతదారుల నుంచి సొమ్ము రాబడుతున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# తెలుగోడి సాహిత్య సేవకు పట్టం..

(మొదటి పేజీ తరువాయి)
అంతేకాదు ఆయన అభ్యుదయ కవి. శ్రామిక పక్షపాతిగా పేరు గాంచారు. ప్రస్తుతం అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శిగాను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగాను పనిచేస్తున్నారు. 2023లో జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి తెలుగు సాహితీవేత్తగా గుర్తింపు పొందారు. 1972 నుంచి అభ్యుదయ రచయితల సంఘం కార్యకర్తగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు బాధ్యతలు నిర్వహించారు. 1972లో సమిధ అనే కవితతో తన సాహితీ ప్రస్థానాన్ని ప్రారంభించారు. వివిధ విమర్శనా గ్రంథాలను, సాహిత్యవ్యాసాల సంపుటి , కవిత్వాన్ని రచించారు. ఇప్పటికే ఆయన తెలుగు భాషాపురస్కారం, సుంకర సత్యనారాయణ స్మారక పురస్కారం, మిలీనియం లాయర్ పురస్కారం లను అందుకున్నారు. లక్ష్మీ నారాయణ 1954, అక్టోబర్ 24వ తేదీన గుంటూరు జిల్లా నూజెండ్ల మండలం చెరువుకొమ్ముపాలెం గ్రామంలో గోవిందరెడ్డి, లింగమ్మ దంపతులకు జన్మించారు. మధ్యతరగతి కుటుంబం.. తండ్రి ఓ సామాన్య రైతు.. బిఎ డిగ్రీ చదివిన తర్వాత బీఎల్ చేశారు. గుంటూరులో న్యాయవాద వృత్తిని చేపట్టారు. భార్య పేరు గీత, టీచర్ గా పనిచేస్తున్నారు. ఈ దంపతులకు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 21 భాషలకుగాను కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలను సాహిత్య అకాడమీ ప్రకటించింది. బెంగాలీ, ఉర్దూ, డోగ్రి భాషలకు సంబందించిన అవార్డులను త్వరలో ప్రకటించనున్నారు. పురష్కరాలకు ఎంపికయిన రచయితలకు వచ్చే సంవత్సరం దేశ రాజధాని ధిల్లీలో ఈ పురష్కరాలను అందజేయనుంది. శాలువా తో సన్మానం చేసి ఆ అవార్డు కింద లక్ష రూపాయల నగదును బహుమతిగా అందజేయనున్నారు. ఈ అవార్డ్ కోసం తెలుగు బాష నుంచి మొత్తం 14 పుస్తకాలను సిఫార్స్ చేసినట్లు.. అందులో దీపిక' అభ్యుదయ సాహిత్య వ్యాస సంపుటిక ఎంపికఅయినట్లు తెలుస్తోంది.

# పేర్నినాని చుట్టూ బియ్యం అక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)
పేదల బియ్యాన్ని బుక్కినవారినెవ్వరనీ వదిలే ప్రసక్తే లేదని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్..మరోమంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబం మెడకు రేషన్ బియ్యం వివాదం చుట్టుకుంది. మచిలీపట్నం మండలం పొట్లపాలెంలో నాని సతీమణి పేరుతో ఉన్న గోడౌన్లో బియ్యం మిస్సింగ్ వ్యవహారాన్ని ప్రభుత్వం సీరియస్గా తీసుకుంది. పేర్ని నాని కుటుంబానికి చెందిన గోడౌన్లో 187 టన్నుల రేషన్ బియ్యం మాయమయ్యాయి. అయితే, తమ గౌడౌన్లో మాయమైన బియ్యం ధర ఎంతో చెప్తామని కృష్ణాజిల్లా జేసీకి లేఖ రాయడం సంచలనంగా మారింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో గత నెల 28, 29 30 తేదీల్లో పౌర సరఫరాల శాఖ అధికారులు ఎంఎల్ఎస్ పాయింట్లలో తనిఖీలు చేపట్టగా 187 టన్నుల తేడా ఉన్నట్లుగా గుర్తించారు. కోటి డెబ్బై లక్షల రూపాయలు చెల్లించాలంటూ నోటీసులు పంపారు . దీంతో మాజీ మంత్రి పేర్ని నాని కోటి రూపాయల డీడీలు తీయించి ఈ నెల 14న జేసీ కార్యాలయంలో అందజేశారు. మరో 70 లక్షల రూపాయలను సోమవారం చెల్లించారు. మొత్తంగా రెండు విడతల్లో కలిపి రూ.1.7 కోట్ల డీడీలను అధికారులకు అందజేశారు. ఈ వ్యవహారంలో గోడౌన్ ఓనర్ గా ఉన్న జయసుధ పై క్రిమినల్ కేసు నమోదు చేశారు పోలీసులు దీంతో పేర్ని సతీమణి జయసుధ, తనయుడు కృష్ణమూర్తి అజ్ఞాతంలోకి వెళ్లారు. మచిలీపట్నం జిల్లా కోర్టులో జయసుధ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీని విచారణను ధర్మాసనం తిరిగి 19కు వాయిదా వేసింది. రెండు రోజులు తర్వాత పేర్నినాని అజ్ఞాతం వీడారు. సోమవారం తన ఇంటికి చేరుకోవడంతో వైసీపీ నేతలు ఆయనను పరామర్శించారు . బియ్యం లెక్కల్లో తేడాలు ఎందుకు వచ్చాయో తనకు తెలియదని పేర్ని నాని అంటున్నారు. తాము తప్పు చేయలేదు కాబట్టే బియ్యం మాయంపై లేఖరాశామని పేర్నినాని చెప్పారు.మరోవైపు పేర్ని జయసుధ పేరుతో రేషన్ నిల్వలు ఉన్న గోడౌన్ ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని మార్కెటింగ్ గోడౌన్లకు తరలించారు. తర్వాత లెక్కలు చూసి తేడాలుంటే కేసులు పెడతామని అధికారులు అన్నారు. పేర్నినాని కేసులో కక్ష సాధింపులేమీ లేదన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్.. 4వేలకు పైగా బ్యాగులు మిస్ అయినట్టు గుర్తించామన్నారు. దర్యాప్తు తర్వాత చట్టప్రకారం పేర్ని నాని కుటుంబంపై చర్యలుంటాయన్నారు. మరోవైపు తమ నేతలను కూటమి ప్రభుత్వం టా÷–గ్గ÷ట్ చేసిందంటోంది వైసీపీ. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే వేధింపులకు పాల్పడుతుందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తంగా స్టెల్లా అనే నౌకలో ఈ బియ్యం దొరకడం మరో ట్విస్ట్. మొత్తంగా గత ఐదేళ్లుగా బియ్యాన్ని సముద్రాన్ని దాటించారు. తెలంగాణలో సైతం హోటళ్లకు ఈ బియ్యం కల్పతరువుగా మారింది.

# అదానీ వ్యవహారంపై జేపీసీతో విచారణ చేపట్టండి

అమరావతి, డిసెంబర్ 18 ఆంధ్ర ప్రగతి:
ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ వ్యవహారంపై వెంటనే జేపీసీ ఏర్పాటు చేసి విచారణ జరపాలని మోదీ ప్రభుత్వాన్ని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అలాగే గౌతమ్ అదానీ వద్ద వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ముడుపులు తీసుకున్న వ్యవహారంలో ఏసీబీ రంగంలోకి దింపి విచారణ చేపట్టేలా ఆదేశించాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడలో గౌతమ్ అదానీపై చర్యలు తీసుకోవాలంటూ ఏఐసీసీ పిలుపు మేరకు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో ఛలో రాజ్భవన్ యాత్ర చేపట్టారు. అయితే ఈ యాత్రను నగర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. అదానీ, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మధ్య ముడుపుల వ్యవహారంపై నిజానిజాలు నిగ్గు తేల్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. స్వయంగా ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్కి అదానీ గ్రూప్ రూ.1,750 కోట్లు లంచం ఇచ్చారని అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్బీఐ నివేదిక ఇస్తే.. కేంద్రంలో మోడీ కానీ.. రాష్ట్రంలో చంద్రబాబు కనీసం నోరు విప్పడం లేదంటూ వైఎస్ షర్మిల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనిపై విచారణ సైతం జరిపించడం లేదన్నారు. అదానీ మీద ఈగ కూడా వాలనివ్వడం లేదని కేంద్ర ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. ప్రపంచం ముంగిట దేశం పరువు, ఖ్యాతిని అదానీ తీస్తే.. ఆయన వద్ద లంచాలు తీసుకొని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరువు తీశారని మండిపడ్డారు. స్వలాభం కోసం విద్యుత్ను అధిక ధరకు కొనుగోలు చేసి.. జనం నెత్తిన రూ.1.50 లక్షల కోట్ల భారం వేశారని ఆరోపించారు. ఇదో పెద్ద కుంభకోణమంటూ గతంలో తెలుగుదేశం పార్టీ తీవ్ర ఆరోపణలు చేసిందని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ప్రధాని మోదీకి, అదానీకి భయపడి టీడీపీ మౌనం పాటిస్తోందన్నారు. లంచం ఆరోపణలు వెల్లువెత్తినా.. గౌతమ్ అదానీ వ్యవహారంలో కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అందుకు నిరసనగా ఛలో రాజ్భవన్ కార్యక్రమం చేపట్టాలని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఏఐసీసీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సారథ్యంలో జరిగిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఇక పక్క రాష్ట్రం తెలంగాణలో సైతం ఛలో రాజ్ భవన్ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ సహచరులు సైతం హాజరయ్యారు.

# రాష్ట్ర డిజిపి నుండి ప్రశంసా పత్రాలు అందుకున్న... కర్నూలు జిల్లా ఎస్పీ.

ఆంధ్ర ప్రగతి కర్నూలు డిసెంబర్ 18:
జాతీయ లోక్ అదాలత్ లో 7,913 కేసులను పరిష్కరించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన కర్నూలు జిల్లా పోలీసులు.ఇటీవల ముగిసిన జాతీయ లోక్ అదాలత్లో అత్యధిక కేసులను పరిష్కరించుటలో ప్రతిభ కనబర్చిన కర్నూలు జిల్లా పోలీసులు.
డిసెంబరు 14న జిల్లాలో ముగిసిన జాతీయ లోక్ అదాలత్ లో రాష్ట్రంలోనే అత్యధిక కేసులను పరిష్కరించిన జిల్లాగా కర్నూలు జిల్లా పోలీసుశాఖ మొదటి స్థానంలో నిలిచిందని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ బుధవారం తెలిపారు.
లోక్ అదాలత్ లో 7,913 కేసులను పరిష్కరించుటలో క్రియాశీలకంగా పని చేసిన జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ , డిసిఆర్బి సిఐ గుణశేఖర్ బాబు, కర్నూలు మూడవ పట్టణ సిఐ శేషయ్య, కోర్టు మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ మనోహర్, కర్నూలు త్రీ టౌన్ కానిస్టేబుల్ జాన్సన్, కర్నూలు తాలుకా కానిస్టేబుల్ తిక్కస్వాములను రాష్ట్ర డిజిపి సిహెచ్. ద్వారకా తిరుమలరావు బుధవారం డిజిపి కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా




పత్రాలను అందజేశారని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషనలలో లోక్ అదాలత్ లో పరిష్కారానికి అర్హత కలిగిన కేసులను ముందుగా గుర్తించి, ఆయా కేసుల్లో ఫిర్యాదిదారులు మరియు కక్షిదారుల మధ్య సమన్వయం సాధించేందుకు క్షేత్ర స్థాయిలో చక్కని ప్రణాళితో పని చేసామన్నారు. న్యాయస్థానాల విలువైన సమయాన్ని ఆదా చేయడంతోపాటు, స్వల్ప వివాదాలు, క్షణికావేశం పై నమోదైన కేసుల్లో ఇరు వర్గాలను డిసెంబరు 14న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ నందు ప్రవేశ పెట్టడంతో, న్యాయస్థానం ముందు హాజరై, ఇరువర్గాలు రాజీ పడినట్లుగా వెల్లడించడంతో 7,913 కేసులను పరిష్కరించామన్నారు.
భవిష్యత్తులో కూడా ఇదే స్పూర్తితో పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ పిలుపునిచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ మెగా లోక్ అదాలత్లో 17,138 కేసులు డిస్పోజ్ కాగా, వాటిలో కర్నూలు జిల్లా పోలీసులు 7,913 కేసులను డిస్పోజ్ చేసి, రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచారని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు.
ప్రథమ స్థానంలో కర్నూలు జిల్లా, ద్వితీయ స్థానంలో విజయనగరం జిల్లా , తృతీయ స్థానంలో కృష్ణా జిల్లాలు నిలిచాయి.
ఈ కార్యక్రమంలో సిఐడి అడిషనల్ డిజి డా. రవిశంకర్ అయ్యాన్నార్, లా అండ్ ఆర్డర్ ఐజి శ్రీ సీహెచ్.శ్రీకాంత్, ఈగల్ ఐజి శ్రీ ఆకె రవికృష్ణ, రైల్వే మరియు స్పోర్ట్స్ ఐజిపి కే.వి.మోహనరావు పలువురు ఉన్నతాధికారులు, ఇతర జిల్లాల ఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పశు సంవర్ధక శాఖలో పోస్టుల భర్తీకి చర్యలు..

**- మంత్రి అచ్చెన్నాయుడు - 297 పోస్టులకు త్వరలో నోటిఫికేషన్**
**- కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రాయితీ రుణాలు**
**- ఏపీ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం**

అమరావతిడిసెంబర్ 18 ఆంధ్ర ప్రగతి:
ఆంధ్రప్రదేశ్లోని పశుసంవర్ధక శాఖలో 297 పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. బుధవారం ఏపీ సచివాలయంలో పశుసంవర్ధక, మత్స్య శాఖల ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నారు. **వడ్డీ రాయితీతో రుణాలు..**పశు కిసాన్ క్రెడిట్ కార్డులపై మూడు శాతం వడ్డీ రాయితీతో రూ.2 లక్షల వరకు రుణాలను ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఏపీలో తీర ప్రాంత అభివృద్ధికి నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. మత్స్యకారుల బోట్లకు ఇంధన రాయితీలతో ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆగిపోయిన మత్స్యకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ అనుసంధానంతో పశువుల షెడ్ల నిర్మాణం, గడ్డి పెంపకం మరింత ఎక్కువ మంది లబ్దిదారులకు అందించేందుకు నివేదిక పంపాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు

# మూడేళ్లలో అమరావతి నిర్మానం పూర్తి

రాజమండ్రి,డిసెంబర్ 18 ఆంధ్ర ప్రగతి:
ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం రానున్న మూడేళ్లలో పూర్తి చేస్తామని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడికక్కడ నిలిచిపోయిన ఏపీ రాజధాని అమరావతి పునఃనిర్మాణంపై వేగంగా అడుగులు వేస్తోంది.. ఇప్పటికే అనుమతి లభించిన 45 వేల కోట్ల రూపాయల నిర్మాణాలకి కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపి.. టెండర్లు పిలవబోతున్నామని తెలిపారు. అమరావతి మొత్తం ప్రాజెక్టు వ్యయం 62 వేల కోట్ల రూపాయలు అని వెల్లడించారు. రాజమండ్రిలో పర్యటనలో మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి.. వచ్చే ఏడాది జులైలో రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. గత ఆరు నెలలుగా రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పరిపాలన గాడిలో పెట్టామని అన్నారు. రాజధాని అమరావతిలో రానున్న మూడేళ్లలో ఐదు ఐకానిక్ టవర్లు.. 250 మీటర్ల ఎత్తులో అసెంబ్లీ భవనం.. హైకోర్టు సహా.. అధికారుల నివాసాలు.. ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తామని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. ఇక, నగర పాలక సంస్థ, ఇండియన్ ఆయిల్ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసి నిర్వహించనున్న ఫిల్లింగ్ స్టేషన్ ఇతర కార్పొరేషన్లకు స్ఫూర్తిదాయకమని అన్నారు మంత్రి నారాయణ.. రాజమహేంద్రవరంలో నూతనంగా ప్రారంభించుకున్న పెట్రోల్ బంకును స్పూర్తిదాయంగా తీసుకొని.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీ పరిధిలో పెట్రోల్ బంకులు ఏర్పాటు కార్యాచరణ ప్రణాళికలు ఏర్పాటు చేయటం జరుగుతుంది. గత ప్రభుత్వం టాక్స్ లను ఎన్నోసార్లు పెంచారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు సంబంధించి వినియోగిస్తున్న వాహనాల ఆయిల్స్ ప్రతి నెలా రూ.25.54 లక్షలు ఖర్చు చేస్తున్నాం. ఆర్ఎమ్సి ద్వారా ఐఒసిఎల్ సౌజన్యంతో పెట్రోల్ బంకు ఏర్పాటు వలన ఖర్చు ఆదా అవుతుంది. ఈ పెట్రోల్ బంకు నిర్మాణానికి నగరపాలక సంస్థ అందుకు అవసరమయ్యే స్థలాన్ని అందించింది. ఈ బంక్ ఏర్పాటు ద్వారా రోజుకు రు.3 లక్ష రూపాయలు టర్నోవర్ జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ వెల్లడించారు.

## పరోక్షంగా వినియోదారుల
# కోర్టులో కేసు వేయవచ్చు




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 18: నంద్యాల లోని నూనెపల్లి లోని నవభారత్ హై స్కూల్ నందు జాతీయ వినియోగదారుల వారోత్సవాలు మొదటి రోజు భాగంగా విద్యార్థులకు వినియోగదారుల అవగాహన సదస్సు జరిగినది. ఈ ముఖ్య కార్యక్రమానికి నవభారత్ హై స్కూల్ అధినేత ఎస్ఎండి హుస్సేన్ మరియు వినియోగదారుల జిల్లా అధ్యక్షుడు న్యాయవాది సయ్యద్ అమిర్ భాష వినియోగదారుల సంఘం సభ్యుడు గుబ్బ రజనీకాంత్ పాల్గొనడం జరిగినది. వినియోగదారుల అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము డిసెంబర్ 18 నుంచి 24 వరకు వారోత్సవాలు జరుగుతాయని అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారని కావున విద్యార్థి విద్యార్థినీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజేతలు కావాలని కోరారు. వ్యాసరచన పోటీలో వినియోగదారుల న్యాయ పరిపాలన ప్రచువల్ విచారణ డిజిటల్ సౌలభ్యం గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయని చెప్పారు ఇందులో భాగంగా మొదటి రోజు ప్రతి యొక్క వినియోగదారు డు తమ హక్కులను తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందని ప్రతి ఒక్కరు ల విద్యను పొందాలని కోరారు. ప్రతి జిల్లాకు ఒక వినియోదారుల కోర్టు ఉన్నందున ప్రత్యక్షంగా కేసు వేయలేని వారికి పరోక్షంగా వర్చువల్ విధానముతో కేసు వేయడం వీలుగా చేయుటే ప్రభుత్వ ఉద్దేశం ఎక్కడ కంఫర్ట్ ఉంటే వెబ్సైట్లు డౌన్లోడ్ చేసుకొని విధానము లో కేసు వేయవచ్చును జిల్లా అధ్యక్షులు న్యాయవాది అమిర్ భాష వ్యాఖ్యానించారు. ఇందులో పాల్గొన్నవారు విద్యార్థులు స్కూల్ స్టాప్ పాల్గొన్నారు.

## మైనార్టీలు తమ హక్కులను తెలుసుకోవాలి




ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ డిసెంబర్ 18: మైనార్టీ సోదరులు తమ హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష అలియాస్ హుస్సేన్ వల్లి మరియు ఆవాస్ కమిటీ నాయకులు నిజాముద్దీన్ పేర్కొన్నారు. ఈరోజు ఆళ్లగడ్డ పట్టణంలోని మౌళి వీధిలో గల బీరువాళ్ళ భాషా స్వగృహంలో జాయింట్ యాక్షన్ కమిటీ మరియు ఆవాస్ కమిటీ సంయుక్తంగా మైనార్టీ హక్కులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం మైనార్టీలకు కల్పించిన హక్కులపై ప్రతి మైనార్టీ సోదరులు కనీస అవగాహన కలిగి ఉండాలని మీడియా ముఖంగా కోరారు. కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ మరియు ఆవాస్ కమిటీ సభ్యులు ఎలక్ట్రీషన్ బాజన్, బర్సాత్ బాబా, గౌస్ పియర్, షేర్ షాషావలి, మెకానిక్ నూర్ భాషా, అబ్దుల్ ఖాదర్, ఇస్మాయిల్ బేగ్, పసివుల్లా ఖాద్రి, మసివుల్లా, అక్రమ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు జిల్లా కలెక్టర్, ఎస్. పి ల దృష్టికి తీసుకెళ్లిన బైరెడ్డి



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 18: నంద్యాల జిల్లా ప్రజల సమస్యలు నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్. పి ఆదిరాజ్ సింగ్ రాణా, జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ ల దృష్టికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తీసుకెళ్లారు. బుధవారం సాయంత్రం నంద్యాల బొమ్మలసత్రంలోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంకు వచ్చిన ప్రజలు, కొందరు భాధితులు, రైతుల సమస్యలు తెలుసుకున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రజల సమస్యలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నంద్యాల ఎంపీ ఆఫీసుకు వచ్చిన ప్రజల సమస్యలు అధికారులకు విన్నవించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని, నంద్యాల జిల్లా ప్రభుత్వం ఆసుపత్రి ముందు 27 చిరు వ్యాపార కుటుంబాలకు భరోసా ఇచ్చిన జిల్లా ఎస్. పి ఆదిరాజ్ సింగ్ రాణాకు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు. పలు గ్రామాల రైతుల భూముల సమస్యలు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ల ద్వారా పరిష్కారం జరుగుతుందని ఆయన అన్నారు.

## పద్మావతి నగర్ సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రిఎన్ఎండి ఫరూక్






ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 18: నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న అలెన్సోలి నుంచి పద్మావతి నగర్ ఆర్చి వరకు ఇరువైపులా సీసీ రోడ్డు నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మున్సిపాలిటీ సాధారణ నిధుల ద్వారా రోడ్డును వేయడం జరుగుతుందని నంద్యాలలో గుంతలు లేని రోడ్లను నిర్మించడమే మా యొక్క ధ్యేయమని మంత్రి ఫరూక్ తెలిపారు. అలాగే నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దుతామని ప్రజల సమస్యల పరిష్కరిస్తామని గత 5 సంవత్సరాల వైసిపి పాలనలో నంద్యాల అభివృద్ధిలో వెనుకబడిపోయిందని నంద్యాల అభివృద్ధి చేసి తీరుతామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్, మాజీ కౌన్సిలర్లు , టిడిపి నాయకులు , కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 48 పరిశ్రమల యూనిట్లకు 3.91 కోట్ల రాయితీ మంజూరు.

### -చిన్న పరిశ్రమల అభివృద్ధికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి.

### -జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 18: జిల్లాలో ఉపాధి అవకాశాలు కల్పించే నూతన పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్ బాబు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగ అభివృద్ధికి సంబంధిత అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి నూతన పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో 48 పరిశ్రమల యూనిట్లకు 3.91 కోట్ల రూపాయల సబ్సిడీ మొత్తాన్ని మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలు స్థాపించే ఎంటర్ప్రీనర్స్ కు సంబంధించి పెండింగులో వున్న 14 యూనిట్లను పరిశీలించి మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్, స్టాండ్ అప్ ఇండియా కింద నిర్దేశించిన 66 యూనిట్ల లక్ష్యాన్ని అధిగమించి 82 యూనిట్లకు 2.94 కోట్ల రూపాయల మార్జిన్ మనీ కింద మంజూరు అయిందని కలెక్టర్ తెలిపారు. ఎమ్ఎస్ఎమ్ఈ యూనిట్ల స్థాపన కొరకు స్వీకరించిన దరఖాస్తులను నిర్దేశిత గడువు లోపు పరిష్కరించే విధంగా బ్యాంక్ అధికారులకి ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద ఇప్పటివరకు 6576 యూనిట్లు మంజూరు చేసి ప్రభుత్వానికి పంపామన్నారు. ఈ సమావేశంలో 932 యూనిట్లు అనుమతిస్తూ ప్రభుత్వానికి పంపేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పురోగతిలో ఉన్న భారీ పరిశ్రమలకు సంబంధించిన మౌలిక సౌకర్యాలను త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీఐఐసీ పారిశ్రామిక వాడలకు సంబంధించి మౌలిక వసతుల ఏర్పాటుకు సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశ్రామిక అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

# టి బి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి


### -శాస్త్రవేత్త డాక్టర్ రాబర్ట్ కోచ్ సేవలు చిరస్మరణీయం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 18: మన దేశం టిబి వ్యాధిని నిర్మూలించడానికి అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా పూర్తి స్థాయి లో వైద్యాన్ని అందిస్తుంది ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డిఎంహెచ్ డాక్టర్ వెంకటరమణ తెలిపారు. డిసెంబర్ లో క్షయ వ్యాధికి కారణమైన మైకోబాక్టీరియా టూబర్ క్యూలాసిస్ ని కనుగొన్న శాస్త్రవేత్త డాక్టర్ శ్రీ రాబర్ట్ కోచ్ జయంతి వారోత్సవాల సందర్భంగానంద్యాల పట్టణం నందు నంద్యాల జిల్లా డిఎంహెచ్వో వెంకటరమణ అధ్యక్షతన సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో డిశంబర్ లో క్షయ వ్యాధికి కారణమైన మైకోబాక్టీరియా టూబర్ క్యూలాసిస్ ని కనుగొన్న శాస్త్రవేత్త డాక్టర్ రాబర్ట్ కోచ్ జయంతి వారోత్సవాల ను పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులుడాక్టర్ జాఫ్రుల్లా బి సి హెచ్ ఎస్, డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి, డాక్టర్ అంకిరెడ్డి ,డాక్టర్ కాంతారావు,డాక్టర్ రాజేంద్రనాథ్ రెడ్డి , వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా డిఎంహెచ్వో వెంకటరమణ,సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని నంద్యాల జిల్లా డిఎంహెచ్వో వెంకటరమణ , సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

# గుండెపోటుతో ఇద్దరు లారీ డ్రైవర్లు మృతి

### -సంతాపం వ్యక్తం చేసిన డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శివరాం



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 18: డోన్ పట్టణం కొండపేట ప్రాంతానికి చెందిన ఇద్దరు లారీ డ్రైవర్లు డి.గిరిబాబు (45),రామాంజనేయులు స్వగ్రామం గోసానిపల్లి (45) గుండెపోటుతో వేరు వేరు ప్రాంతాలలో మృతి చెందారు. వారి మృతికి డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శివరాం సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం డోన్ పటంలోని కొండపేట ప్రాంతంలోని ఇరువురి స్వగృహాలకు వెళ్లి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిబాబు నంద్యాల మేఘన ట్రాన్స్పోర్ట్ కు చెందిన ట్యాంకర్ లారీని జమ్మలమడుగు దగ్గర గల దాల్మియా సిమెంట్ పరిశ్రమ నుండి లోడు తీసుకుని చిత్తూరులో అన్లోడ్ చేసి సోమవారం రాత్రి అక్కడే రోడ్డు పక్కన లారీని ఆపి నిద్రించే సమయంలో నిద్రలోనే మృతి చెందడం జరిగింది అన్నారు. లారీలో క్లీనర్ కూడా లేనందున అక్కడ ఏం జరిగిందన్న విషయం తెలియడం లేదు అని క్లీనర్ ఉండి ఉంటే కనీసం ఆస్పత్రికైనా తీసుకుపోయేవాడని ఆయన అన్నారు. మరో మృతుడు రామాంజనేయులు లారీని లోడు చేసుకోవడానికి తాడిపత్రి దగ్గరలో గల ఎల్ అండ్ టి సిమెంటు పరిశ్రమ దగ్గర వేచి ఉన్న సమయంలో ఉన్నట్టుండి ఆయాసంతో బాధపడుతూ తీవ్ర అస్వస్థతకు గురి అయ్యారని గమనించిన తోటి డ్రైవర్లు తాడిపత్రిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం అర్ధరాత్రి మరణించడం జరిగింది అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నేషనల్ పర్మిట్ కలిగిన లారీలకు ఇద్దరు డ్రైవర్లతో పాటు క్లీనరు డ్యూటీలో ఉండాలని కానీ లారీ యజమానులు ప్రభుత్వ నిబంధనలను తుంగలోతొక్కి కనీసం క్లీనర్ కూడా లేకుండా డ్రైవర్ ను మాత్రమే డ్యూటీలకు పంపుతున్నారని ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో డ్రైవర్లు దిక్కులేని చావులకు గురి అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా ఇటువంటి సహజ మరణాలకు లారీ యజమాని దయ తలచి అరకొర సహాయం చేస్తే తప్ప లారీ పైన ఎటువంటి ఇన్సూరెన్స్ లూ వర్తించక,ప్రభుత్వాలూ ఆదుకోక డ్రైవర్ల కుటుంబాలు వీదిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.రెడ్డి, రంగడు, ఆదినారాయణ,ఎర్రన్న, రాము,నాగరాజు, శ్రీనివాసులు, వెంకట రాముడు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## నెల్లూరు జిల్లాలో జికా వైరస్ కలకలం



నెల్లూరుడిసెంబర్ 18 ఆంధ్ర ప్రగతి: నెల్లూరు జిల్లాలో జికా వైరస్ కలకలం సృష్టిస్తోంది. మర్రిపాడు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలుడికి ఈ వైరస్ సోకినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాలుడి ఆరోగ్యంలో సమస్యలు కనిపించడంతో స్థానికంగా ఆందోళన మొదలైంది. ఈ సమాచారం బయటకు రావడంతో గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు. ముందుగా నెల్లూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో బాలుడికి చికిత్స అందించారు.

అయితే, వ్యాధి నిర్ధారణ కాలేకపోవడంతో అతడిని చెన్నైకి తరలించారు. అక్కడ చికిత్స కొనసాగిస్తున్నప్పటికీ, పూర్తి నిర్ధారణ కోసం బాలుడి రక్త నమూనాలను పుణేలోని ప్రముఖ ల్యాబ్కు పంపించారు. నివేదికల కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు. జికా వైరస్ లక్షణాలు ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలుగా వెంకటాపురం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు వైరస్ గురించి అవగాహన కల్పించి, అవసరమైన మందులు, చికిత్సలు అందిస్తున్నారు. జికా వైరస్ వ్యాప్తిని నివారించేందుకు ప్రాధాన్యతతో తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

## రహదారుల భద్రతా ప్రమాణాలకు పటిష్ట చర్యలు

### -వివిధ ప్రాంతాలలో ప్రమాద సంకేత సూచికల ఏర్పాటు.

### -జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 18:జిల్లాలో రహదారుల భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేందుకు, రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల పట్టణంలోకి ప్రవేశించు వివిధ మార్గాలలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో చాపిరేవుల, వెంకటేశ్వరపురం, రైతు నగరం, అయ్యలూరి మెట్ట మొదలగు ప్రాంతాలలో సైన్ బోర్డ్స్ (రోడ్డు ప్రమాద సంకేత సూచికలు) ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాక నంద్యాల పట్టణంలో మరియు వివిధ బ్లాక్ స్పాట్ల (ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలలో) ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా మరియు వాహనాల వేగాన్ని నియంత్రించుటకు స్పీడ్ బ్రేకర్లు, ప్రమాదాల గుర్తింపు సూచికల బోర్డులు, జిగ్ జాగ్ బారికేడింగ్ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. నంద్యాల జిల్లా పోలీసులు జిల్లాలో ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా రోడ్డు ప్రమాదాల నివారణకు పాఠశాలలు, కళాశాలు, ముఖ్యమైన కూడళ్ళు, రద్దీ ప్రదేశాలు, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక









# కిసాన్ మేళాను ప్రారంభించిన

## మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి..!

**-ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన వంగడాలు, పంట సాగులో కొత్త మెళకువలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటివి రైతులు అందిపుచ్చుకోవాలి.**
**-భవిష్యత్తులో వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరుగుతుందన్న మంత్రి. -ఆకట్టుకున్న వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనలు.**

**ఆంధ్ర ప్రగతి**
**నంద్యాల డిసెంబర్ 18:**

మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, అధిక దిగుబడి ఇచ్చే నూతన వంగడాలు, పంట సాగులో నూతన విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటివి అందిపుచ్చుకొని రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం మైదానంలో ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నేడు నంద్యాల జిల్లా కలెక్టరేట్ లో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా మైదానంలో నిర్వహించిన "కిసాన్ మేళా" కార్యక్రమాన్ని మంత్రులు, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా తదితరులు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ ఏడీఆర్ఆర్ డా. ఎం జాన్సన్, ఆచార్య ఎన్ జి రంగా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ శారదా జయలక్ష్మి దేవి, బోర్డు మాజీ సభ్యులు భగీరథ చౌదరి, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య,



కలెక్టర్ శ్రీమతి రాజకుమారి

ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులను అవలంబించి అధిక దిగులు సాధించాలని ఆకాంక్షించారు. తూర్పు ప్రాంతంలో ఎన్నో కాలువలు ఉన్నాయని మన ప్రాంతంలో కేసీ కెనాల్ మాత్రమే ఉండేది అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ఎస్ఆర్బిసి, తెలుగు గంగ, బానకకచర్ల తదితర సాగునీటి ప్రాజెక్టులకు పునాది వేసి రాయలసీమ ప్రాంతానికి నీళ్లు అందించి సస్యశ్యామలం చేశారన్నారు. జిల్లాలో రైతుల కోసం ఏర్పాటుచేసిన ఆగ్రో, షుగర్ ఫ్యాక్టరీలు అంతరించి ఉపాధి లేకుండా చేశాయన్నారు. గతంలో ఐదు లక్షల ఎకరాలు పత్తి పండించే రైతులు నేడు లక్ష ఎకరాలకు పరిమితమై ఉన్నారని ఇందుకు గల కారణాలను అన్వేషించాలని మంత్రి పేర్కొన్నారు. అలగనూరు ప్రాజెక్ట్ పూర్తి అయితే 40 టీఎంసీ లనీరు నిల్వ ఉంటుందని, అలాగే పోలవరం పూర్తయితే శ్రీశైలం వాటర్ ను పుష్కలంగా మనమే వాడుకోవచ్చని మంత్రి తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం బాధాకరమని, రైతుల పంటలకు గిట్టుబాటు కల్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.

రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం గురించి పూర్తి అవగాహన ఉన్న, నిత్యం పొలాల్లో ఉండే రైతన్నలకు తాము కొత్తగా వ్యవసాయంలో మెళు కువలు చెప్పే పరిస్థితి ఉత్పన్నం కాదన్నారు. తాము కూడా రైతు కుటుంబం నుంచే వచ్చామని, చిన్నతనంలో మా తల్లిదండ్రులుకు వ్యవసాయ పనుల్లో సాయపడేవాళ్లమన్నారు.. అయితే నేడు కాలం మారిందని అందుకనుగుణంగా.. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, అధిక దిగుబడి ఇచ్చే నూతన వంగడాలు, పంటల సాగులో సరికొత్త



విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటివి చూసి రైతులు కూడా నూతన వ్యవసాయ విధానాలకు అలవాటు పడాలన్నారు. శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి తక్కువ శ్రమతో ఎక్కువ దిగుబడి సాధించే.. శనగ, కొర్రలు, ప్రొద్దు తిరుగుడు, మొక్క జొన్న వంటి నూతన వంగడాలను ఆవిష్కరిస్తున్నారని వాటిని అందిపుచ్చుకోవడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. సాంకేతికతను, నూతన వంగడాలను ఉపయోగించి, వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ఇప్పటికైనా రైతులు తమ ఆలోచన విధానం మార్చుకోవడం ద్వారా అతి తక్కువ ఖర్చుతో అధిక పంట దిగుబడులు సాధించే విధంగా ఆధునిక వ్యవసాయ విధానాలను అవలంభించాలని మంత్రి పిలుపునిచ్చారు. భూపరీక్షలు (సాయిల్ టెస్టింగ్) చేసినప్పుడు, పంట మార్పిడి అవసరమని, తరచుగా ఒకే పంటను వేయడం, ఎరువులు వినియోగం ఎక్కువ కావడం వల్ల భూసారం తగ్గిపోతుందన్నారు. నేడు మార్కెట్ లో ఒక పంటకు రేటు ఎక్కువ ఉందని తెలిస్తే అందరూ అదే పంటను వేయడం వంటి కారణాలతో ఆ పంట ఉత్పాదకత పెరిగి, దిగుబడి వచ్చే నాటికి ఆ పంటకు మార్కెట్ లో డిమాండ్ తగ్గడంతో రైతుకు గిట్టుబాటు ధర అందని పరిస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి పంటలను సమతుల్యం చేసుకోవాల్సిన బాధ్యత కూడా రైతులపై ఉంటుందన్నారు. నేడు వ్యవసాయానికి కూలీల కొరత కూడా తీవ్రంగా వేధిస్తోందని, కూలీ ఖర్చులను తగ్గించుకోవడానికి, నేడు యాంత్రీకరణను పెంచుకోవడం ఒక్కటే మార్గమన్నారు. ప్రభుత్వం కూడా సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను కూడా అందిస్తోందని వాటిని వినియోగించుకోవాలన్నారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన డ్రోన్ సదస్సు ద్వారా.. వ్యవసాయ రంగంలో రానున్న రోజుల్లో డ్రోన్ ల వినియోగం మరింత పెరగనుందన్నారు. డ్రోన్ ల ద్వారా స్ప్రే చేయడం వంటివి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ హబ్ ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యవసాయ రంగంలో వచ్చిన వినూత్న పరికరాలను అందిపుచ్చుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా రైతులు మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో కూడా పోలవరం నిర్మాణం పూర్తయితే, రాయలసీమ సస్యశ్యామలం అవుతుందనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నదుల అనుసంధానానికి తెరతీశామన్నారు. ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వాలనే ఆలోచనతో త్వరలో మరిన్ని ప్రాజెక్టులు పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో నీరు చెట్టు అనే కార్యక్రమం చేపట్టడం ద్వారానే నేడు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరగడానికి ప్రధాన కారణమన్నారు. మాది రైతు ప్రభుత్వం.. రైతులకు అండగా ఎప్పుడూ మా ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చారు.. ఈ సందర్భంగా రైతు కార్మికులు, రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పరిశోధకులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.. అలాగే స్థానికంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రైతు బిడ్డగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో 5.9 లక్షల ఎకరాలు సాగునీటి కాలువల కింద సాగవుతున్నాయని... రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకుని అందుకు అనుగుణంగా పంటలు వేసుకొని మంచి దిగుబడులు సాధించాలన్నారు. ఎరువులు మోతాదుకు మించి వినియోగించడం వల్ల భూములు నిర్వీర్యం అయిపోతున్నాయన్నారు. రైతులు అనురాధనా పద్ధతులను అవలంబించి మిశ్రమ పంటలు వేసుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. పండిస్తున్న చిరుధాన్యాలకు వ్యాల్యూ ఎడిషన్, ప్యాకింగ్ మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 70 వేల హెక్టార్లలో ఒకే సెనగ పంటకు పరిమితమై మిగిలిన 9 నెలల కాలం వృధాగా ఉంచకుండా ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతులను మోటివేట్ చేయాలన్నారు. ప్రతి కుటుంబం ఉపాధి పరిశ్రమగా మారాలని కలెక్టర్ తెలిపారు. అధునాతన పద్ధతులను అందిపుచ్చుకొని చక్కటి వ్యవసాయం చేసే సత్తా రైతుల్లో ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకుముందు కిసాన్ మేళాలో భాగంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ ఉత్పత్తులను, ఏర్పాటు చేసిన స్టాళ్లను సైతం మంత్రులు, కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిసాన్ మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ గ్రామాల నుంచి రైతులు పండించి తీసు కొచ్చిన వ్యవసాయ ఉత్పత్తులు భళా అనిపిం చాయి. అనంతరం వ్యవసాయంలో నూతన ఆవిష్కరణల కోసం కృషి చేసిన శాస్త్రవేత్తలు, పరిశోధకులకు మంత్రుల చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది.



మంత్రి ఎన్ఎండి ఫరూక్,



పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత



---

# వడ్డెర్ల అభ్యున్నతి కోసం కృషి చేస్తా..!

**-ప్రభుత్వం పథకాలు వడ్డెర కుటుంబాలకు అందేలా ప్రయత్నం చేస్తున్నాము.**

**-ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 18:
నంద్యాల వడ్డెర్ల అభివృద్ధి చెందేలా కృషి చేస్తాం ప్రభుత్వ పథకాలను ప్రతి వడ్డెర కుటుంబాల ప్రయత్నాలు చేస్తున్నామని ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ బుధవారం నాడు సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలో ఇంతవరకు వడ్డెర్ల కోసం కళ్యాణ మండపం లేదని అలాగే ఎంతోమంది వడ్డెర నిరుపేదలు ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాంటి వారికి ఇల్లు ఇప్పిస్తాము నంద్యాల జిల్లాలో ప్రతి వడ్డెర ఇంటికి తిరిగి ఇండ్లు లేని ప్రతి వడ్డెర కుటుంబంతో ప్రతి గడపకు వచ్చి పెన్షన్లు ప్రభుత్వ పథకాలను చేరేలా కృషి చేస్తానని అని అన్నారు.



# వృత్తి నైపుణ్యాలలో శిక్షణ నివ్వండి.!

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 18:
నిరుద్యోగ యువత వివిధ వృత్తి నైపుణ్య రంగాల్లో రాణించేందుకు ఉపాధి శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నైపుణ్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు వివిధ ఉపాధి రంగాలలో వృత్తి నైపుణ్యాల శిక్షణ ఇచ్చి ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలోని పారిశ్రామిక రంగ యూనిట్ల నెలకొల్పనలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమయ్యే వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న స్కిల్ హబ్స్, స్కిల్ కాలేజ్ ట్రైనింగ్స్, జాబ్ మేళాల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలన్నింటినీ గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పిఎంఈజిపి, పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద మంజూరు చేస్తున్న యూనిట్లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.



# హోంగార్డులకు హైకోర్టు బాసట

అమరావతి,ిడిసెంబర్ 18 ఆంధ్ర ప్రగతి: హోంగార్డులకు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. కానిస్టేబుళ్ల భర్తీలో హోంగార్డులను ప్రత్యేక కేటగిరీగా పరిగణించాలని హైకోర్టు తెలిపింది. ఈమేరకు స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఆరు వారాల్లో ప్రత్యేక మెరిట్ జాబితా తయారీ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.

